## క్రొమ్మి

5వ పేజీ కొరవ

ఒక్కటిగా వుండి తమ కులం వారి అభి వృద్ధి కోసం పాటుపడాలని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీహరి, శేషయ్య, సుబ్బారావు, డాక్టరు రవి తదితరులు పాల్గొన్నారు.

### బోగోలులో వెలగని వీధి లైట్లు

బోగోలు పంచాయతీలో ఆరు నెలలుగా వీధి లైట్లు వెలగడం లేదు. వీధి లైట్లను ఇండెంట్ల ద్వారా కొనుగోలు కూడా చేశారు. కాని ఇక్కడి పాలకులు, అధికారులు, ప్రజలు చీకట్లో మగ్గుతున్నా పట్టించుకోవడం లేదు. లైట్లు వున్నాయి, వేసే వారు లేరు అనే పాట పాడుతున్నారు. బోగోలు - విశ్వనాథరావుపేటను కలిపే ఆర్అండ్‌బి మార్గంలో బోగోలు పంచాయతీ సరిహద్దులో వీధిలైట్లు వెలగడం లేదు. ఈ మార్గంలో ఇరు ప్రక్కల పెరిగిన కంపచెట్లు, దట్టమైన అడవిని తలపిస్తున్నది. కొనుగోలు చేసిన లైట్లను వేసేందుకు మనుషులు లేరనే మాట విడ్డూరంగా వుంది. పంచాయతీ అధికారులు కుంభకర్ణ నిద్రను వీడాల్సి వుంది.

### ట్రాన్స్‌కో అవినీతి అధికార్లపై చర్యలేవీ?

ట్రాన్స్‌కో కాంట్రాక్ట్ పనులలో అవినీతి చోటు చేసుకుందని విజిలెన్స్ సిఫార్సుతో కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టినా అధికార్లు అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారు. కావలి పట్టణంలో జలదంకి మండలంలో జరిగిన విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్మాణంలో అవినీతి చోటు చేసుకుందని, నాసిరకంగా పనులు జరిగాయని కొందరు అధికార్ల ప్రోత్సాహంతో ఫిర్యాదులు వెళ్లడంతో రమణారెడ్డి, కృష్ణారెడ్డి అనే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు విద్యుత్ శాఖ అధికార్లు. కాని వారు చేసిన పనులను పర్యవేక్షించి బిల్లులు చేసిన ఎఇ, ఎడి, డిఇలపై మాత్రం చర్యలు తీసుకోకుండా వున్నతాధికార్లు కాపాడుతుండటంలో ఆంతర్యం ఏమిటన్నది అర్థం కావడం లేదు. బ్లాక్ లిస్ట్‌లో పెట్టిన పద్ధతి కూడా సక్రమంగా లేనందువల్ల కాంట్రాక్టర్లు కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకొన్నట్లు సమాచారం. కావలి డివిజన్‌లో జరిగే ట్రాన్స్‌కో పనుల్లో అవినీతి అక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నా ఉన్నతాధికార్లు చర్యలు తీసుకోవడంలో విఫలమౌతున్నారన్న విమర్శ వుంది. సిఎండి గోపాల్‌రెడ్డి అయినా జోక్యం చేసుకొని కావలి ట్రాన్స్‌కోను సంస్కరిస్తే వినియోగదారులకు మేలు జరుగుతుంది.



రాష్ట్ర అవతరణ స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా కస్తూర్బా కళాక్షేత్రంలో నిర్వహించిన రైతు దినోత్సవాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ రవిచంద్ర. ప్రక్కన జిప ఛైర్మన్ చెంచలబాబు వున్నారు.

### వార్డన్ల సస్పెన్షన్

5వ పేజీ కొరవ

క్షేమ శాఖాధికారి ఎ.ప్రసాద్‌రావు తన విధులను నిర్లక్ష్యంగా నిర్వహిస్తూ తన పరిధిలోని హాస్టళ్లలో 7,10 తరగతి చదివే పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు కలెక్టర్ అతనికి ఛార్జి మెమో ఇచ్చారు. వేలాది రూపాయలు జీతం తీసుకొంటూ పేద పిల్లల కడుపులు కొట్టే వార్డెన్, మేట్రిన్‌లకు సస్పెన్షన్ పెద్ద శిక్షకాదు.


**LAND FOR SALE**

నెల్లూరు హరనాథపురం దగ్గర సింహపురి రైస్ మిల్లు మరియు హౌస్ నెం. 16-4-1800లకు దక్షిణం వైపు, తూర్పున 303అడుగుల రోడ్ ఫేసింగ్ కల్గి అపార్టుమెంట్లు లేక Row హౌసెస్ నిర్మించుటకు యోగ్యమైన ఎ.1-22సెం., భూమి అమ్మకమునకు కలదు.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

**98486 26455**

**08626 - 245819**


**Before the District Consumer's Forum, Kadapa**

**P.P.No:40/2005 :: C.D.No:58/2002**

G.Narasimhulu, S/o Veera Raghavulu, Aged 32 years, Hindu, residing at D.No:5/1483, Sreeram Nagar, Proddutur, Kadapa Dist... Petitioner/Complainant/D.Hr

Vs

D.Venkata Rama Rao, Propritor of Venkata Ramana Yatra Special, Office at Shop No:3, P.M.Reddy Complex, R.S.Road, Nellore - 524 001... Respondent/J.Dr

రెస్పాండెంట్‌కు నోటీసు

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీపైన డబ్బులు వసూలు నిమిత్తము వాది మీపైన దావా దాఖలు చేసియున్నారు. పై దావా 18/11/05వ తేదిన మీరు హాజరు అగుటకు గాను వాయిదా ఉన్నది. కావున మీరు ఆ రోజు ఉదయం 10-30గం॥లకు పైకోర్టులో మీరు స్వయంగా గాని,మీ వకీలు ద్వారా గాని హాజరై ఏవైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకోవలసినది. లేనిచో పరోక్షమున తీర్మానం చేయబడును.

(కోర్టు ఉత్తర్వు మేరకు)

P.రాజేంద్రప్రసాద్, బి.కాం.బి.ఎల్.,

పిటిషనరు తరపు అడ్వకేటు, కడప.

**ఉత్తరక్రియలు**

మా ఇంటి వెలుగు



శ్రీ మోపూరు సుందరరామిరెడ్డి గారు

శాశ్వత ధర్మకర్త

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం, నార్త్‌రాజుపాళెం.

30-10-05తేదిన స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

**ఉత్తరక్రియలు**

**16-11-05తేది బుధవారం: చిలుపు**

**17-11-05తేది గురువారం: పెద్దకర్మ**

నెల్లూరు వెంకట్రామపురం (విజయమహల్ సెంటర్)లోని మా స్వగృహము నందు జరుగును.

భార్య: మోపూరు [illegible]

కుమారులు - కోడళ్ళు

మోపూరు [illegible] - [illegible]

మోపూరు [illegible] - [illegible]

మోపూరు [illegible] - [illegible]



